# భూములు ఆగమైతయ్

- పట్వారీల వ్యవస్థ తెస్తామంటూ ప్రచారం
- మళ్లా భూ పంచాయితీలే అంటూ రైతుల నిట్టూర్పు
- హస్తం పార్టీ నేతలకు ఎవుసం తెలుసా అంటూ కర్షకుల్లో పెల్లుబికిన ఆగ్రహం

## కాళ్లరిగేలా ఆఫీసుల చుట్టూ తిరగాల్సిందే..

గతంలో ఏడాది కో సారి పహాణీ నకలే తీసు కునెటోళ్లం. ఎం దుకంటే మా భూము లున్నా యా లేక అధికారులు ఎవరి పేరుమీది కన్నా మార్చి నారా? అని తెలుసుకోనొక్కె. ఒక్క ఏడాది తీసుకో కపోతే మా భూమి మాకు తెలి యకుండానే ఇతరుల పేర అధికారులు మార్చే సేవారు. అప్పుడు రెవెన్యూ అధికారులను న మ్మే పరిస్థితి లేదు. గ్రామాల్లో పలుకుబడి ఉన్నోళ్లు అంతోఇంతో ఇచ్చి భూములు వారి పేర రాయించు కునెటోళ్లు. ప్రభుత్వం ధరణి ప్రవేశపెట్టిన తర్వాత ఎవరికి రూపాయి లెల్లింపే అవసరం లేకుండా తాసీల్దార్ ఆఫీస్‌లోనే రిజిస్ట్రేషన్ చేస్తున్నరు. గతంలో పాస్ పుస్తకాల కోసం పటేల్, పట్వారీతోపాటు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఇవ్వకుండ డా సతాయించేవారు. ధరణి వచ్చాక భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుంటే దళారులు, రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండా 15 రోజుల్లో పాస్‌బుక్ వస్తుంది. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే దళారులకు, డాక్యుమెంట్ రాసేవారికి డబ్బులివ్వాలి. రిజిస్ట్రేషన్ అన తర్వాత పాస్‌బుక్ కోసం తాసీల్దార్, వీఆర్వోల వద్దకు వెళ్తే వాళ్లు ఉండరు. ఎన్నోసార్లు ఆఫీసు చుట్టూ తిరిగితే కాని పాస్‌బుక్ ఇచ్చేవారు కాదు. ధరణి వచ్చినంక ఆ పరిస్థితి లేదు. నేరుగా ఇంటికే పాస్‌బుక్ వొస్తుంది. పాత పాస్ పుస్తకాలు ఉన్నప్పుడు మాకు తెలియకుండానే దొంగ పాస్ పుస్తకాలు సృష్టించి తాసీల్దార్, వీఆర్వోలతో నాయకులు కుమ్మక్కై పొలాలు బదలాయించు చేయించుకునెటోళ్లు. ఇప్పుడు అలా జరగదు. ధరణి ఏర్పాటుతో భూములకు భద్రత కలిగింది. ఇటువంటి దాన్ని కాంగ్రెస్‌లు తీసేయాలని చూస్తున్నారు. వారికి ఏం పోయే కాలం వచ్చిందో. ధరణి లేని సమయంలో రైతుల భూములకు భద్రత లేదు. రికార్డుల్లో అధికారులు రైతుల పేర్లు రౌండప్ చేసి ఇతరుల పేర్లు ఎక్కించేవారు. ఇతరులకు ఎక్కినట్లు రైతులకు తెలిసేది కాదు. క్రాప్‌లోన్ ఇతర కారణాలతో బ్యాంకుకు వెళ్లినప్పుడు విషయం తెలిసేది. అప్పుడు దానిని మార్చుకోనిక్కె ఆఫీసుల సుట్టూ తిరిగి పైసలు అయిపోయేవి. ధరణి వచ్చినంక భూములు ఇతరులకు బదలాయించే అవకాశం లేదు. రైతు తాసీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఫింగర్‌ప్రింట్ వేస్తే తప్పా ఇతరులకు భూమి బదలాయింపు కాదు. ధరణిలో లోటు పాట్లు ఉండొచ్చు కానీ దీని వల్ల రైతుల భూములకు భద్రత ఉండడంతో మేమంతా ప్రశాంతంగా నిద్రపోతున్నం.

**-వానుదేవుడు, రైతు, కుర్వపల్లి, గద్వాల మండలం**

## రైతులపై ఎందుకింత కక్ష సాధింపు..?

ధరణి వచ్చినంక రిజిస్ట్రేషన్ సులువైంది. నా సన్నిహితులు భూమిని పంచు కుంటుంటే నేను విట్నెస్‌గా వెళ్లా. నేనే మా ఎంత సమయం అవుతుందోనని భయపడ్డా. కానీ అర్ధగంటలో పని అయి పోయింది. ధరణి వచ్చినంక రిజిస్ట్రేషన్ ఇంత సులువైందా అని ఆశ్చర్యపోయా. ధరణి పోర్టల్ అన్నదాతల భూమికి అండగా నిలిచింది. రైతు ప్రమేయం లేకుండా ఏ ఒక్కడూ సెంట్ భూమి కూడా దోచుకోలేడు ఇది సత్యం. వీఆర్వో, తాసీల్దార్ ఐలు లేకుండా రెండు కంప్యూటర్ల అప్లికే షన్ ద్వారా ధరణి పోర్టల్ నమోదై పాస్‌బుక్ వస్తుంది. ధరణి వల్ల రైతుబంధుకు దరఖాస్తు లేకుండానే రైతుఖాతాలో నగదు జమైతుంది. రైతు బీమా కూడా నేరుగా ఇంటి వద్దకే వస్తుంది. బ్యాంక్ లోన్ తీసుకోవడానికి చాలా సులువైంది. ధరణికి ముందు బ్యాంకు అధికారులు పాస్‌బుక్ ఎంక్వయిరీ చేయనిక్కె నెల సమయం తీసుకునేవారు. అదే ఇప్పుడైతే ధరణి పోర్టల్ ఓపెన్ చేసి అక్కడే వివరాలు చూసి బ్యాంకు లోన్‌కు ప్రతిపాదనలు పెడ్తున్నరు. చదువుకోని రైతుకు కూడా అది అన్ని విధాలుగా సహకరిస్తుంటే, మేం అధికారంలోకి వస్తే తీసేస్తమంటున్న కాంగ్రెసోళ్లు, రేవంత్ పుట్టగతులు లేకుండ పోతరు. వాళ్లకసలు సాగుపై అవగాహన లేదు. మూడు గంటల కరెంట్ అంటరు, ధరణిని తీసేస్తమంటరు. ఏం పాపం చేసినారని రైతులపై ఇంత కక్ష సాధింపు చర్యలు? ధరణి రైతులకు చాలా మేలు. ఉన్నది తీసి ముంచుతానంటే మేమెట్లా నమ్ముతం. తొక్కి పాతరేస్తాం. సాగు రైతుల ఐక్యతలో కాంగ్రెస్ కనుమరుగవ్వడం ఖాయం. కారు పార్టీ నిలబడడం నిజం.

**- బండ్ల విజయ్‌కుమార్‌రెడ్డి, రైతు, ధరూర్**

## మళ్లీ లంచాలియ్యాల్సిందే..

అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేసింది ధరణి పోర్టల్. రైతు పాస్‌బుక్ పోగొట్టుకొన్నా, అప్పుకిందపాస్‌బుక్‌లు గుంజుకు పెట్టుకున్నా రైతు వేలిముద్ర లేకుండా సెంట్ భూమి కూడా వేరేవాళ్లు తీసుకోలేరు. అలాగే నేడు చదువుకోని రైతులు కూడా రిజిస్ట్రేషన్‌పై అవగాహన పెంచకున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ భూముల రిజిస్ట్రేషన్, రైతుకు భూమి హక్కునైతే తెచ్చిన అత్యంత అద్భుతమైన డిజిటలైజేషన్ ప్రక్రియ ధరణి. డిజిటల్ ఇండియా పేరు మీద ఎంత దోపిడి జరుగుతుందో మనకు తెలుసు. ఓటీపీ చెబితే డబ్బులు మాయం, లింక్ నొక్కితే మన వివరాలన్నీ హ్యాక్ అయితున్నయ్. కానీ రైతు భూమిని హ్యాక్ చేసి మార్చలేరు. కుటుంబసభ్యుల పేరు మీద భూమిని మార్చుకోవ డానికి ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేదు. ధరణి పోర్టల్‌లో అన్‌లైన్ చేసుకుని ఆఫీసు కెళ్లి వివరాలు చెబితే ఇరవై నిమిషాల్లో భూమిని మన పేర మార్చుకొనే వెసులు బాటు కల్పించిన తెలంగాణ ప్రభుత్వం. ధరణిని రద్దు చేస్తే రైతు పాస్‌బుక్‌కు భరోసా ఉండదు. ఏదో అవసరానికి ఆసామి వద్ద అప్పు తెచ్చుకుంటే ఎప్పుడు వాని పేరు మీద దొంగ రిజిస్ట్రేషన్ చేసుకుంటాడో తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తీసేసి మళ్లీ లంచాలు, ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు, దొంగ ఖాతాల మార్పిడికి అవకాశం ఇవ్వాలని చూస్తుంది. కాబట్టి మనం అన్ని రకాలుగా ఆలోచించి బీఆర్ఎస్‌కే ఓటు వేయాలి. ధరణిలో మన భూమి, రైతుబంధు, మన నీళ్లు, 24 గంటల కరెంటుతో రైతు సౌభాగ్యంగా ఉండాలంటే ధరణిని తెచ్చి కారు ప్రభుత్వమే ఉండాలి. కాంగ్రెస్ మాకొద్దు.

**- నాగర్‌దొడ్డి వెంకట్రామిరెడ్డి, రైతు, ధరూర్ మండలం**

## ఒకరి కోసం పదిమందిమి వెళ్లేది..

గతంలో భూముల అమ్మకం, కొనుగోలు చేయాలంటే ఒకట్రెండు రోజులు పట్టేది. ఇప్పుడు ఆ పరిస్థితే లేదు. ధరణిలో మనకు అవసరమైన రోజు స్లాట్ బుక్ చేసుకుంటే చాలు. మర్నాడు పది, పదిహేను నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూరయితుంది. అప్పట్లో భూములు రిజిస్ట్రేషన్ కావాలం టే పట్వారీ తప్పనిసరి. ఈయనకు, డాక్యుమెంట్ రైటర్‌కు లింక్ ఉండేది. దీంతో రైతు చాలా ఇబ్బందులు పడేవారు. పొలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఖర్చు తడిసి మోపెడయ్యేది. ఒకరి రిజిస్ట్రేషన్ కోసం పదిమంది రైతులు వెళ్లేవారు. వారికి నాన్‌వెజ్, మందు తప్పనిసరి. ధరణితో భూములకు భద్రత పెరిగింది. ధరణిలో తమ భూమి నమోదయ్యింటేనాలు కింద నిస్తాయి, పైస్థాయి వరకు ఏ అధికారి దాన్ని ఏమీ చేయలేరు. ఇంత మంచి ధరణిని కాంగ్రెసోళ్లు తీసేస్తమని చెప్పడం బాలేదు.

**- భీంరెడ్డి, రైతు, గట్టు**

## ఏ పంట వేయాల్నో వాళ్లే చెప్తే బాగుండు..

రైతుకు 24 గంటల కరెంటియ్య బట్టే తెలంగాణ ధాన్యాగారమైంది. ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం దేశంలో సాగు పరం గా ప్రగతిని సాధిస్తుందంటే ఇక్కడ వ్యవసా యానికి మంచి సౌల తులున్నాయని ఇట్టే అర్థమైతుంది. 24 గంటల నాణ్యమైన కరెంట్ ఉండ బట్టే వ్యవసాయ రంగంలో అనతి కాలంలోనే విప్లవాత్మకమైన అభివృద్ధిని సాధించాం. మూడుగంట కరెంట్ సాగుకు సరిపోతదంటే అది అహం కారంతో వచ్చే మాట తప్పా.. ఆచరణ సాధ్యం కానిది. కాంగ్రెస్‌కు అధికారం కావాలి. కానీ మంచి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా అది సాధ్యం కాదు. అందుకే అనవసరమైన మాట్లు మాట్లాడుతుండి. ఆ కాంగ్రెస్‌ను గెలిపించుకుని టన్ హెచ్‌పీ మోటర్లు కొనలేరు. మూడుగంటల కరెంటుతో మూడు గుంటలు కూడా తడపలేం. నేను సీడ్ ఆగ్రనైజర్‌ను. నాకు వ్యవసాయంపై పూర్తి అవగాహన ఉంది. మూడుగంటల కరెంట్ అంటే అది అన్నదాతను అన్యాయం చేసేందుకు తప్పా ఆదుకోవడానికి కాదు. రైతుకు కూడా పనులు చూసుకునే వెసులుబాటు ఉండాలంటే 24 గంటల కరెంట్ కచ్చితంగా వుండాలి. మూడుగంటల కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతు పొలం వద్దనే పడిగాపులు కాయాలి. తల్లిని చూసుకోలేడు, పిల్లని చూసుకోలేడు, సేద్యమే సర్వంగ బతకాలి. మూడుగంటల కరెంటుకు ఏసంట వేయాలో కూడా కాంగ్రెస్ చెప్పింటే బాగుండు. అడ్డమైన మాటలు మాట్లాడే రేవంతేకు రైతులు కచ్చితంగ ఓటుతో నడ్డి విరుస్తం. మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటం. 24 గంటల కరెంట్‌స్తే మా ఇష్టం వచ్చినప్పుడు పొలానికి వెళ్లి నీళ్లు పెట్టుకుంటం. అందుకోసం కారునే గెలిపించుకుంటం.

**- కేశన్నగారి రాఘవేందర్‌రెడ్డి, యువరైతు, ధరూర్ మండలం**

## కరెంట్ కోసం ఇబ్బందులు పడాల్సిందే..

కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నం. ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వకుండె. ఎప్పుడు సేన్ల కాడ కరెంట్ కోసం ఎదురుచూసె టోళ్లం. అర్ధరాత్రి సేనుకాడికి పోయి కరెంటు కోసం పడిగాపులు కాసెటోళ్లం. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు కరెంటు కష్టాలు తప్పినయ్. 24గంటల పాటు విద్యుత్ సరఫరా అవుతుండడంతో అవసరమైన సమయంలో రైతులు తమ పంటలకు నీళ్లు పారించుకుంటున్నరు. పంట దిగుబడి కూడా శాన పెరిగింది. రైతులు ఆనందంగా వ్యవసాయం చేస్తున్నరు. మమ్మల్ని అన్ని రకాలుగా ఆదుకుంటున్న కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలి.

**-అర్కిగేలి రామన్న, జమ్మి చేడు, గద్వాల మండలం**

## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## ధరణి తీసేస్తే మళ్లీ మొదటికొస్తది..



గతంలో రైతులు పడిన కష్టాలను దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ సారు తీసుకొచ్చిన మార్పు ధరణి. అలాంటి ధరణి వల్ల నష్టాలు ఉన్నాయని కాం గ్రెసోళ్లు కుయుక్తులు పన్నుతున్న రు. ధరణి రాక ముందు తాసీల్దార్ కార్యా లయంల్లో అధికారుల కంటే దళారీలు ఎక్కువ ఉండెటోళ్లు. పట్టా మార్పిడి కోసం వీఆర్వోను కలవనిక్కె ఊళ్లోని మోతేబరిని తీసుకెళ్లి మాట్లాడాలి. అంతా ఓకే అయితే తాసీల్దార్ కాడికి వెళ్లాలంటే వీఆర్వోనే రావాలి. అక్కడ పని కావాలంటే ముందు లంచం మాట్లాడుకోవాలి. ఆయన ఎక్కడికి రమ్మంటే అక్కడికెళ్లి ఏమి అడిగే అది ఇవ్వాల్సిందే. నిరుపేదలైతే ఇక అంతే సంగతి. డబ్బులు ముట్టజెప్పినా వాళ్లు పని చేసినక్కనే పోయి పట్టాబుక్కు తెచ్చుకోవాలె. కానీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చినంక వీఆర్వోలను తీసేసి ధరణిని తెచ్చింది. స్లాట్ బుక్ చేసుకొని మరునాడు తాసీల్దార్ ఆఫీసుకు పోతే రక్కున పనైతుంది. ఇంతమంచి ధరణిని తీసేసి భూమాత పోర్టల్ తీసుకొస్తమని కాంగ్రెసోళ్లు చెప్తున్నరు. అట్లా ఐతే మళ్లా పాత పద్ధతొచ్చి ఆఫీసర్ల చుట్టూ కాళ్లరిగేలా తిరగాలి. లంచాలివ్వందే ఏపని కాదు. ధరణి చాలా బాగుంది. ఇది ఇలాగే కొనసాగాలి.

**-సంపత్‌కుమార్‌రెడ్డి, రైతు, చెన్నిపాడు**

## నిద్ర మాని నీళ్లు పారవెట్టుకున్నం..

ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన ఆరుగంటల కరెంట్‌కే అలసిపోయినం. ఇప్పుడు మూడుగంటలే సాలంటున్నారు. రైతులు మళ్లీ బిచ్చమెత్తుకునేటట్టు చెద్దామని కాంగ్రెసోళ్లు అనుకుంటున్నరు. ఆనాడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు వస్తలేవా? కంటికి నిద్ర లేకుండా సేన్లకు నీరు పారవెట్టుకున్నాం. తెలంగాణ వచ్చినంక వ్యవసాయం చాలా అభివృద్ధి చెందింది. ఈ సమయంలో మూడుగంటలు కరెంటిస్తే సాగు సచ్చిపోతుంది. కాబట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మళ్లీ మోసపోవద్దని నాను తోటి రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా.. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటే సరిపోతుందని రేవంత్ రెడ్డి చాలా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నడు. ఇది రైతులపై వారికి ఉన్న ప్రేమ.. మళ్లీ రైతులను మోసం చేస్తమంటే ఊకోం. పదేండ్లు ఇంటి వద్ద కూర్చుండే కూడా వారికి బుద్ధిరాలేదు. ఇప్పుటైనా మారితే అసెంబ్లీలో కనీసం ప్రతిపక్ష హోదా అయిన దక్కుతది.

**- చిన్న రామన్‌గౌడు, రైతు, కేటీదొడ్డి**

## అరెకరం కూడా తడవదు..

కాంగ్రెసోళ్లు చెబుతున్నట్లు రైతు 10హెచ్‌పీ మోటర్ పెట్టడం సాధ్యం కాదు. చిన్న, సన్నకారు రైతులు చిన్నమోటర్లు ఏర్పాటు చేసుకొని పొలాలకు నీరు పారించుకుంటరు. పది హెచ్‌పీ పెట్టి నీటిని బోరు నుంచి తోడుకోవడం సాధ్యమా. కాల్వల్లో నీరు ఉన్న రైతులు ఐదు హెచ్‌పీ మోటర్‌తో నీరు పారించుకుంటరు. అదే ఎక్కు వ.. తెలంగాణ రాష్ట్రం వచ్చినంకనే రైతులు బాగుపడ్డారు. ఇప్పుడి ప్పుడే ప్రభుత్వం అందించే సహాయంతో పొలాల బాట పట్టారు. బాగుపడిన వ్యవసాయాన్ని నాశనం చేయడానికి కాంగ్రెసోళ్లు ప్రయత్నిస్తున్నారు. వారి మాటలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. గతంలో ఆ ప్రభుత్వం రెండు విడతలుగా ఆరు గంటల కరెంట్ ఇస్తే ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు 24 గంటల కరెంట్ వస్తుండడంతో ప్రశాంతంగా పొలాలకు నీరు పారించుకుంటూ మంచి దిగుబడి పొందుతున్నం. కాంగ్రెస్ పార్టీ రైతులను ఆగం చేయనిక్కె కుట్ర చేస్తుంది. అప్పట్ల రాత్రి పూట పొలాలకు నీరు పెట్టనిక్కె వెళ్లి ఎన్నో ఇబ్బందులు పడ్డం. కరెంట్ కోసం ఎదురు చూసే పరిస్థితి. మూడుగంటల కరెంట్‌తో అరెకరం కూడా తడవకుండె. వాళ్లేమో ఓట్ల కోసం ఏమేమో చెబుతున్నారు. వారి మాటలు మేం నమ్మం.

**- బుచ్చన్న, రైతు, సంగాల, గద్వాల మండలం**

# మూడుగంటలిస్తే మునుగుడే..

- రైతు బాగుపడుతుంటే కాంగ్రెస్‌కు కండ్లమంట
- రేవంత్ నోట మూడు గంటల కరెంట్ మాట
- 10 హెచ్‌పీ మోటర్లు సరిపోతాయని అబద్ధాలు
- వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించేలా హస్తం యత్నం

## పైసా ఖర్చు లేకుండా పట్టా వచ్చింది..

ధరణి వచ్చినంక భూములన్నీ భద్రంగా ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకునే లా మంచిగ చేసిండ్రు. భూమి అమ్మాలన్నా.. కొనాల న్నా.. పైసా ఖర్చు లేకుండా పట్టా బుక్కు వస్తుంది. మీసేవల పోయి ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుంటే మరునటి రోజున తాసీల్దార్ ఆఫీసుల నా పేరున భూమి రిజిస్ట్రేషన్ అయ్యింది. ఎవ్వరికీ ఒక్క పైసా కూడా లంచమియ్యలేదు. ఇంటికే పట్టాదారు పాసు పుస్తకం పోస్టుల వచ్చింది. గతంలో ఇట్లా పట్టా చేసుకోవాలంటే ఎన్ని పైసలు ఖర్చయి తుండేనో.. పైసలు ఖర్చు చేసినా నెలలు నెలలు ఆఫీసు సుట్టూ తిరిగేటోళ్లం. ఇప్పుడా పని లేకుండాపోయింది. లంచం కూడా ఇచ్చే పని లేదు. రైతులందరూ సం తోషంగ ఉన్నారు. భూమి కొన్న వెంటనే గుంతకా డి నక్కలెక్కన దళారులకు సంబంధం లేకుండా మన పేరుమీదకు భూమి మారిపోతుంది. గతంలో వీ ఆర్వోలు చెప్పిందే వేదంగా ఉండేది. ఇప్పుడా పరిస్థి తి లేదు. ధరణి వచ్చినంక భూములకు రక్షణ పెరిగింది. భూ సమస్యలకు మంచి పరిష్కారం చూపిం డ్రు. పటేల్, పట్వారి వ్యవస్థను తీసేసి రైతులందరి కోసం ధరణిని తీసుకొచ్చి సీఎం కేసీఆర్ సారు మంచి పని చేసిండు. ఉన్నది ఉన్నట్టు, లేనిది లేనట్టు అర్జీ పెట్టుకున్న వెంటనే పనులు జరిగిపోతున్న ధరణిని తీసేస్తామని కాంగ్రెస్సోళ్లు అనడం సరికా దు. ఎన్నో ఎండ్లుగ పంచాయతీ ఉన్న భూములు కూడా ధరణి తోటి పరిష్కారమైతున్నాయి. రైతుల మధ్య భూ పంచాయతీలు పె ట్టేందుకే కాంగ్రెస్ నాయ కులు ఇట్లాంటి పనులు చేస్తున్నారు. రైతులు మంచిగ ఉంటే ఓర్వలేక నే వచ్చే రైతుబంధును ఆపేయాలని, 24గం టల కరెంట్‌ను తీసేసి 3 గంటలే ఇవ్వాలనే మాటలు మాట్లాడుతున్నాయి. వాల్ల మాటలు పట్టేయనుటంటే తినే అన్నంలో మన్ను పోసుకున్నట్టే అవుతుంది. రైతులు అన్నీ తెలుసుకొని ఎవరు వస్తే మనం బాగంటామో ఆలోచించి ఓటియ్యాలి. లేకపోతే మళ్లీ పాతరోజులే వచ్చి దళారుల రాజ్యం ఏర్పడ్తది. అప్పుడు నెత్తి నోరు కొట్టుకున్నా ఐదేండ్లు కష్టాలు పడాల్సిందే. ఈసారి కూడా కేసీఆర్ సర్కారే రావాలి.

**- కేశవులు, ఆరెపల్లి, ఆత్మకూరు**

## రాత్రిళ్లు సద్ది కట్టుకొని పోవాలె

ఊళ్ల ఏ పెద్దమనిషిని అడిగినా కాంగ్రెసోళ్ల కరెంటు బాగోతం చెబుత రు. రైతు ఇంట్లో పడుకునే టైం ఉండకుండె. కరెంటు ఎప్పుడొస్తదో.. ఎప్పుడు నీళ్లుకట్టాలని ఆలోచించు కుంటూ పొలం గట్లమీదే పండెటోళ్లం. రాత్రిపూట పొలానికి సద్ది తీసుకొని పోయిటోళ్లం. పురుగు, పుట్ర బాధినపడి సచ్చిపో యినోళ్ల చాలామంది ఉన్నరు. చలిగాలులకు పానం బాలేక మంచాన పడ్డోళ్లు ఇప్పటికీ ఊళ్లల్ల చెట్టుకింద ఆ రోజులు గుర్తు చేస్తనే ఉంటరు. గతంలో మెడమీద కంబలి, చేతిలో టార్చిలైటు, సద్దిమూట, నోట్లో వేపపుల్ల ఏసుకొని తిరిగేది. ఇప్పుడైతే అవసరం ఉన్నప్పుడు బైక్‌పై పొలానికెళ్లి నీళ్లు పారిస్తున్నరు. రైతుల కష్టాలు సీఎం కేసీఆర్‌కు తెలుసుగనక మద్దతు ధరకు ధాన్యం కొనేలా కొనుగోలు కేంద్రాలు పెట్టిండు. రైతుబీమా, రైతుబంధు అని చానా పథకాలు తీసుకొచ్చి మాకు బంధువయ్యిండు. తెలంగాణ రాష్ట్రం వచ్చినంక కేసీఆర్ సార్ మ్యానిఫెస్టోలో చెప్పనివి కూడా చేసి ప్రజాదరణ పొందిండు. ఉచిత నిరంతర కరెంటు, సాగునీటి కష్టాలు తీర్చడానికి తుమ్మిళ్ల లిఫ్ట్ ఏర్పాటు చేయడం, రైతుబంధు ఇస్తూ సీఎం కేసీఆర్ రైతుల గుండెల్లో నిలిచిపోయిండు.

**- సత్యప్రకాశ్, రామాపురం, వడ్డేపల్లి మండలం**

## ఎంత భూమి తడపాలె..?

తెలంగాణ రాష్ట్రం వచ్చినంక సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి గా పనిచేస్తోంది. ఎన్నో పార్టీలు కొన్నేండ్లు అధికా రంలో ఉన్నాయి కానీ వ్యవసాయ రంగానికి మా త్రం న్యాయం చేయలేకపోయాయి. ప్రస్తుతం ఇస్తు న్న 24 గంటల కరెంటుతో రైతులు, ప్రజలకు ఎంతో మేలు కలుగుతున్నది. నిరంతర విద్యుత్ వల్ల పంటలు సమృద్ధిగా పండుతున్నాయి. పంటలు కూడా మంచి రేటుకు మార్కెట్‌లో అమ్ముకుంటు న్నం. ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంట్ ఇస్తమంటున్నరు. అయితే కరెంటుతో ఎంత భూమి తడపాలె. 24 గంటలు కరెంటిచ్చే పార్టీకే మా మద్దతు ఉంటది.

**గజ్జెంనన్న, రైతు, మల్లెందొడ్డి, మల్దకల్ మండలం**

## సేన్ల కాడ పడిగాపులు కాయాల్సిందే..

కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే సేన్ల కాడ పడిగాపులు కాయాల్సిందే. రాత్రి కరెంట్, లోవోల్టేజీతో చాలా ఇబ్బందులు పడ్డాం. సరిపడినన్ని సబ్‌స్టేషన్లు లేక ఒకేసారి మోటర్లు ఆన్ చేస్తే లోడ్‌పడి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. తెలంగాణ రాష్ట్రం వచ్చినంక సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చి కరెంట్ సమస్యలు తప్పించిండు. ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల సంఖ్య పెంచి 24 గంట లు నాణ్యమైన కరెంట్ ఇస్తున్నడు. వీలున్నప్పుడు పొలం కాడికి పోయి నీళ్లు పెట్టుకుంటున్నం. సాగునీరు, పెట్టుబడికి రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుండడంతో ఏటా రెండు పంటలు సంతోషంగా పండిస్తున్నం. కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేనట్టుంది. 3 గంటల కరెంట్.. 10 హెచ్‌పీ మోటర్లంటు ఏవేవో మాట్లాడుతున్నడు. 3గంటలు కరెంటిస్తే పామాయిల్ తోటలకు తడి సరిపోతదా? 24 గంటలు తడి పెడితేనే తోటలకు మేలు జరుగుతది. 10 హెచ్‌పీ మోటర్లు దిగించనిక్కె ఖర్చు ఎవరు భరిస్తరు? కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోతే గోతిలో పడ్డం. మళ్లీ పాత రోజులొస్తయ్.

**- సురేశ్, రైతు, అయిజ**

## తెల్లవాళ్లు జాగారమే..

కాంగ్రెస్ ప్రభుత్వం మూడుగంటలు కరెంటు అంటుంది. మూడు ముచ్చట బాలేదు. ఆ ముచ్చటే వద్దు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చచ్చే 24 గంటల ఉచిత కరెంటే చాలు. ఎప్పుడు పడితే అప్పుడు పొలం వద్దకెళ్లి నీరు పారిచ్చుకుంటున్నం. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వక ఇంటి కాన్నే పెండ్లాం పిల్లల్ని వదిలేసి పొలం గెట్లపై పండు కునెటోళ్లం. కరెంటు వచ్చిపుడు నీళ్లు పెట్టాలే. మధ్యలో తీసేస్తే మల్ల ఇచ్చేదాక ఆగాలె. తెల్లవాళ్లు జాగారమయ్యే ది. ఇప్పుడైతే పగలు పని చేసుకుని రాత్రి హాయిగా నిద్రపోతున్నం. గతంలో నిద్రకానక సచ్చినం. ఇప్పుడు ఎవరికి ఏ ఎదురు (చింత)లేదు. నిరంతరంకరెంటు ఉంటుంది. ఎవరికి అనువుగ ఉన్న టైంల వాళ్లు మోటర్లు పెట్టుకొని నీళ్లు పారిచ్చుకుంటున్నరు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక రైతులు సుఖపడుతున్నరు. వచ్చే ఎన్నికల్లో కూడా కారు గుర్తుకే ఓటు వేసి కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎంను చేస్తం. అధికారం కోసం వచ్చే కాంగ్రెసోళ్ల మాటలు, మోటర్లకు మీటర్లు పెట్టే పాలకులను మేం నమ్మం.

**- చిన్న కృష్ణయ్యనాయుడు, రైతు, కోనేరు, అలంపూర్ మండలం**